ప్రియమైన ఉపాధ్యాయ మిత్రమా !

నాకు కలిగిన ఒక ఆలోచనను మీతో పంచుకోవాలని ఈ ఉత్తరం రాస్తున్నాను. చాలామంది ఉపాధ్యాయులు పిల్లలకు చక్కని చదువు అందించాలని తపన పడుతుంటారు. వారికి పుస్తకాల రూపంలోగాని, స్నేహితుల రూపంలో కాని ప్రోత్సాహక రూపంలో కాని సరియైన అవకాశం లేక వారు పడే ఆవేదన కార్యరూపం చెందటం లేదు.

మేము ఈ మధ్యన పిల్లలకు చదువులో శ్రద్ధ కలగడానికి తెలుగు భాష మీద ప్రావీణ్యత కోసం కొన్ని ప్రయత్నాలు చేసాము. ఒకటి బాలగేయాలు, పద్యపారిజాతాలు అనే రెండు పుస్తకాలను ప్రచురించి **50,000** కాపీలు వరకు అందజేయటం జరిగింది. ఎక్కడ ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకున్నారో అక్కడ పిల్లలు గేయాలను, పద్యాలను నేర్చుకొన్నారు. అదేవిధంగా కథలను పిల్లలకు చెప్పి వారికి చదువు మీద శ్రద్ధ కలిగించాలనే ప్రయత్నం చేసాము. ఇది కూడా ఉపాధ్యాయుల తోడ్పాటుతో జరగవలసిందేనని మాకు అవగాహన అయ్యింది. ఇంకొక పద్ధతి ఏమిటంటే పిల్లలచేత నాటకాలు వేయించడం. నాటకం వేయాలంటే అందరు ఒకచోట కలవాలి దానికి సమయం మరి ఖర్చుతో కూడుకున్నదని అది మాకు సాధ్యం కాదని అర్థమయింది.

మేము **100** మంది ఉపాధ్యాయులను ఎంచుకుని వారికి ₹ **1202/-** విలువగల **20** పుస్తకాలను ఇచ్చి వారు వాటిని చదివి చక్కని సలహాలు ఇవ్వగలరని మా ఆశ. దీనివెనుక మేము ఎంచుకున్న పుస్తకాలు పట్టీ ఇచ్చినాము మీరు కూడా సలహాలు ఇచ్చినచో వాటిని మార్పులు చేసి **100** మంది ఉపాధ్యాయులకు ఫిబ్రవరి **28**లోపు అందించాలని మా కోరిక.

మా కోరిక ఏమంటే వారు ఈ పుస్తకాలను మే **31:2015**లోపు చదివి వారి అభిప్రాయాలను తెలియజేయాలను కోరతాము. పుస్తకాలను చదవాలని ఆశ వాటి మీద వారి అభిప్రాయాలను రాసి మాకు జూన్ **10:2015**లోపల మాకు పంపించాలి. వారి అభిప్రాయాలను సంకలనం చేసి పుస్తక రూపంలో తీసుకొనిరావాలని ఒకరోజు వర్క్‌షాపు నిర్వహించి ఈ ప్రయోగం వలన ఉపయోగమేమిటంటే, ఉపాధ్యాయుల ఆలోచనలలోను పిల్లలకు బోధించటం కొంత మెరుగుపడటానికి అవకాశం ఉంటుందని కంకలనాన్ని ఆరోజు విడుదల చేయాలని మా సంకల్పం. మీరు ఈ పుస్తకాలను మీరు వ్యక్తిగతంగా ఉంచుకోవచ్చు లేదా మీ పాఠశాల గ్రంథాలయంలో ఉంచవచ్చు. మీ అభిప్రాయాలను వెంటనే తెలియజేయవచ్చు.

గమనిక : ఈ పుస్తకాలను చదివి **500** మాటలతో సమీక్ష రాసిన వారికి ఈ క్రింది విధంగా బహుమతులు ఇవ్వబడతాయి.

| | | |
|---|---|---|
| **1.** | మొదటి బహుమతి | ₹ **5000** |
| **2.** | రెండవ బహుమతి | ₹ **3000** |
| **3.** | మూడవ బహుమతి | ₹ **2000** |
| **4.** | కన్సలేషన్ బహుమతులు **5** గురికి | ₹ **1000** |

దేవినేని మధుసూదనరావు
తెన్నేరు **521 260**
ఫోన్ : **99890 5120**

# ఉపాధ్యాయులకు చదవటానికి పుస్తకాలు

| Sl.No. | Title | Author / Publisher | ₹ Price |
|---|---|---|---|
| **1.** | బాలబంధే బి.వి. నరసింహారావు సంకలనాలు | **3 భాగాలు** | **500.00** |
| **2.** | కథా చిత్రాలు - బ్రతుకు పాఠాలు | చిలకపాటి | **22.00** |
| **3.** | నేర్చుకోవటానికి మొదటి పుస్తకం | **DSF** | **11.00** |
| **4.** | బాలగేయాలు | **DSF** | **11.00** |
| **5.** | పద్యపారిజాతాలు | **DSF** | **11.00** |
| **6.** | చరిత్ర గతి మార్చిన పుస్తకాలు | బెజవాడ శరభయ్య | **50.00** |
| **7.** | తొలి తెలుగు శాసనం | డా॥ వేంపల్లి గంగాధర్ | **60.00** |
| **8.** | పగటి కల | గిజుభాయి | **40.00** |
| **9.** | టీచర్ కథ - కమామిషు | **STU** | **150.0** |
| **10.** | టోట్-చాన్ | వాసిరెడ్డి సీతాదేవి | **50.00** |
| **11.** | కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు | ఆరుద్ర | |
| **12.** | | | |
| **13.** | కాంతి రేఖలు | మన్నద గిరిధరరావు | **80.00** |
| **14.** | పనికొచ్చే కథలు | మన్నద గిరిధరరావు | **90.00** |
| **15.** | ఎలా చదవాలి | మన్నద గిరిధరరావు | **15.00** |
| **16.** | చదువుకుంటే బహుమతి | మన్నద గిరిధరరావు | **12.00** |
| **17.** | సూక్తి సుధ | మన్నద గిరిధరరావు | **10.00** |
| **18.** | మీరు బడి నుండి ఏమి నేర్చుకోవాలి | చిన వీరభద్రుడు | **30.00** |
| **19.** | మీరు ఇంటి నుండి ఏమి నేర్చుకోవాలి | చిన వీరభద్రుడు | **30.00** |
| **20.** | మీరు సమాజం నుండి ఏమి నేర్చుకోవాలి | చిన వీరభద్రుడు | **30.00** |
| | | మొత్తం విలువ | ₹ **1202.00** |